


బిజినేపల్లి మండలం మంగనూరులో మంగళవారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు గ్రామంలో బోనాలతో ఊరేగింపు నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



నాగర్‌కర్నూల్

బుధవారం 23, ఆగస్టు 2017 | పేజీలు 20

కందనూలుకు.. అవార్డుల పంట

కందనూలు ప్రముఖులు జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందారు. సాహిత్య రంగంలో ఇద్దరు, విధి నిర్వహణలో ఒకరు, డిజిటల్ సేవా రంగంలో మరొకరు పురస్కారాలకు ఎంపికయ్యారు.

- ప్రముఖ కవి పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తికి దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారం
- దాశరథి రంగాచార్య స్మారక పురస్కారానికి ఎంపికైన తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ వన్నోజు జయప్రకాశ్
- 2016-జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన మంతటి నారాయణ
- నేషనల్ డిజిటల్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్న సింగోటం సీఎస్‌సీ నిర్వాహకురాలు పద్మ



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సాహితీ దిగ్గజం, చరిత్ర, శిలాశాసనాలు, దేవాలయాల పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి. తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేసిన ఆయనను ఇప్పటికే ఎన్నో పురస్కారాలు వరించాయి. తాజాగా దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారానికి ఎంపికయ్యారు.

దాశరథి రంగాచార్యులతో మాట్లాడుతున్న జయప్రకాష్



నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన వన్నోజు జయప్రకాశ్ దాశరథి రంగాచార్యులపై విస్తృత పరిశోధనలు చేశారు. దాశరథి జీవన ప్రస్థానంపై పరిశోధన చేసి పీహెచ్ డీ పట్టాను స్వీకరించారు. ఆయన కృషికి గుర్తింపుగా దాశరథి రంగాచార్య స్మారక పురస్కారానికి ఎంపికయ్యారు.

వివరాలు 4 లో..



కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న పద్మ

కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామ పంచాయతీ కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) ఆన్ లైన్ ద్వారా పింఛన్లు, బ్యాంకు సేవులు తదితర లావాదేవీల నిర్వహణలో జాతీయ స్థాయిలో నెంబర్ వన్ గా నిలిచింది. అందుకు గుర్తింపుగా కేంద్రం నిర్వాహకురాలు పద్మ కేంద్ర మంత్రి చేతుల మీదుగా డిజిటల్ ఎక్సలెన్సీ పురస్కారాన్ని అందుకున్నారు.



ప్రముఖ కవి సినారె నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న నారాయణ (పాతచిత్రం)

జిల్లాలోని మారుమూల ప్రాంతం మన్ననూర్ గ్రామానికి చెందిన మంతటి నారాయణకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించిన ఆయన 2016 - జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. తాను పనిచేస్తున్న పల్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దారు. దాదాపు 500 చెట్లను నాటి పాఠశాలను నందనవనంలో తీర్చిదిద్దారు.



మన్ననూరు డీటీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

గిరిజనుల మహాధర్నా

3

- సారా తయారీ, విక్రయాలు మానేసిన వారికి ఉపాధి కల్పించాలి
- గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్ డిమాండ్
- మన్ననూర్ డీటీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన

నిధులు, విధులు నిల్

- నిర్వీర్యమైన జిల్లా పరిషత్
- మూడేళ్లుగా ఇదే పరిస్థితి



మధ్య పేజీల్లో..

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య

ఉమామహేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు



అచ్చంపేట: ఎంతో చరిత్ర కలిగిన శ్రీ ఉమామహేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యన భ్యసించిన ఎంతో మంది నేడు అత్యున్నత స్థానాల్లో ఉన్నారని, ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడమే ఇందుకు కారణమని కళాశాల ప్రిన్సిపాల్ వేముల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో పలు విషయాలు వెల్లడించారు.

ఈ ఏడాది కళాశాలలో ప్రవేశాలు ఎలా ఉన్నాయి?

ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకోవడమే భాగంగా విద్యార్థులు భావిస్తున్నారు. ఇక్కడ ప్రైవేట్‌కు ధీటుగా విద్యా బోధన, క్రమశిక్షణ ఉండటం వల్ల విద్యార్థులు కళాశాలలో చేరేందుకు మక్కువ చూపుతున్నారు. దీనికి అనుగుణంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నాం.

కళాశాలలో వసతులు ఎలా ఉన్నాయి?

కళాశాలలో సిబ్బంది సరిపడా ఉన్నారు. వసతులు కూడా వరకు మెరుగ్గానే ఉన్నాయి. 16 మంది టీచింగ్ సిబ్బంది ఉండగా 34 మంది నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు.

మంచి ఫలితాలు సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కళాశాలలో చదివే ప్రతి విద్యార్థిపై అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటారు. ఎప్పటికప్పుడు సందేహాలు తీరుస్తూ ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. ఎలాంటి సందేహాలు ఉన్నా విద్యార్థులు నేరుగా అధ్యాపకులతో సంప్రదించేలా చూస్తున్నాం.

ప్రైవేట్ కళాశాలల పోటీని ఎదుర్కొనేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కళాశాలలో గతంలో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని కళాశాలకు పిలిపించి వారిచేత ప్రేరణా తరగతులు, భవిష్యత్తుపై ప్రణాళికలు, ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నాం. జూన్‌లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ కళాశాల మౌళిక వసతులు, అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై వివరిస్తూ ఇంటి వద్దనే అడ్మిషన్ పొందేలా చూస్తున్నాం.

12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

• సుల్తాన్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు

లీడర్ వాయిస్



కొత్తకోట: ముస్లింలకు విద్య, ఉద్యోగ నియామకాల్లో 12 శాతం రిజర్వేషన్ అవసరమని ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రకటించినట్లుగా అమలు చేసి తీరాలని కొత్తకోట మండల టీడీపీ మండలాధ్యక్షుడు కోరాడు. ఎన్నికల హామీ ప్రకారంగా 84 వేల ఉద్యోగాల్లో ముస్లింలకు ప్రాధాన్యం ఇస్తానన్న మాటపై కట్టుబడి ఉండాలి. దయనీయ స్థితిలో ముస్లిం కుటుంబాలు జీవిస్తున్నాయి. అన్ని పార్టీల నాయకులు ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకొని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ఉపాధి అవకాశాలు కల్పించాలి. 12 శాతం రిజర్వేషన్ ఇంక అమలులోకి రాలేదు. ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ వేయడానికి సిద్ధమైతుంది. దీంతో చదువుకున్న ముస్లిం నిరుద్యోగులకు నష్టం జరిగే ప్రమాదం ఉంది. టీఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్ళ పాలనలో మైనార్టీలకు ఇచ్చిన హామీలు ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. ముస్లింల బతుకులు మారినప్పుడే కేసీఆర్ చెపుతున్న బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది. ముఖ్యమంత్రి బంగారు బాటలు వేస్తున్నామని చెప్పుతున్నట్లుగా ఆచరణలో కనబడడం లేదు.





కల్వకుర్తిలోని అమ్మ ఆసుపత్రి ఎదుటనున్న దుకాణాల పక్కన కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదంతో సహజీవనం

• ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే డబ్బాల ఏర్పాటు
• కంచె ఏర్పాటులో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం
• ఆందోళనలో చిరు వ్యాపారులు

కల్వకుర్తి అర్బన్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పలు చోట్ల ప్రమాదభరితంగా ఉన్నాయి. దీనికితోడు కొంత మంది ట్రాన్స్‌ఫార్మర్ల పక్కనే డబ్బాలను ఏర్పాటు చేసుకోవడం ఆందోళన కల్గిస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్లలో సాంకేతిక లోపాల వల్ల అనుకోని సంఘటనలు జరిగితే అంతే సంగతులు. అయినా కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కల్వకుర్తి పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్డులో అమ్మ ఆసుపత్రి ఎదురుగా కొంత మంది జీవనోపాధి కోసం డబ్బాలు ఏర్పాటు చేసుకున్నారు. పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ అనుకొని ఉండటంతో ఎప్పుడు, ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగితే... బాధ్యులు ఎవరన్న ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్‌శాఖ అధికారులు కనీసం కంచె ఏర్పాటు చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నది. పెను ప్రమాదం జరగక ముందే అధికారులు నిబంధనలను పాటించి ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలను ఏర్పాటు చేస్తే ప్రమాదాలను ముందుగానే అరికట్టవచ్చు.

తక్షణమే కంచె ఏర్పాటు చేయాలి.



ప్రమాదభరితంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ శాఖ అధికారులు కంచె ఏర్పాటు చేయాలి. గాలి వానకు ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగి పక్కనున్న డబ్బాలపై పడుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.


-లక్ష్మయ్య, కల్వకుర్తి

ఘనంగా బోనాల పండుగ

అమరచింత: మండల కేంద్రంలో వెలసిన పోశమ్మ దేవతకు కులమతాలకతీతంగా గ్రామంలోని భక్తులు కోళ్ళ, పొటేళ్లను, బోనాలను నైవేద్యంగా అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురువ యాదవులు పోశమ్మకు ఆచారం ప్రకారం మన పక్క రాష్ట్రమైన కర్ణాటకలోని రాయిచూర్ నుంచి తీసుకొచ్చి పూలను పట్టణ పురవీధులగుండా ఊరేగించి పోశమ్మకు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కురువ యాదవులు మేస్త్రీ రాములు, జింకమణ్ణం, గోపాల్‌యాదవ్, తిరుమలేష్, కృష్ణయ్య, ఎల్‌ఐసీ రాజన్న, చెన్నప్ప, సాయన్న, గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు. అలాగే పెద్దమండడి మండలంలోని గ్రామాల్లో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. మహిళలు వీధుల గుండా బోనంతో ఊరేగింపు నిర్వహించారు.



పెద్దమందడిలో బోనం ఎత్తుకున్న మహిళలు



ఆలయంలోని సత్యసాయి, షిరిడీ సాయి విగ్రహాలు



ఆలయ ముఖ ద్వారం

ఆధ్యాత్మికం

భక్తుల కోర్కెలు తీర్చే సత్యసాయి

ఉప్పునుంతల: అచ్చంపేట పట్టణానికి చెందిన తీగల మల్లయ్య సహకారంతో పాటు మండలంలోని తిప్పాపూర్ గ్రామస్థుల విరాళాలతో తిప్పాపూర్ గ్రామంలో రూ.15 లక్షలతో 1996లో శ్రీ భగవాన్ సత్యసాయిరాం ఆలయ నిర్మాణానికి బీజం పడింది. 1999లో నిర్మాణం పూర్తిచేసి శిరిడీ సాయిబాబా పాలరాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తులు నిత్య పూజలు కొనసాగిస్తున్నారు. సాయి కటాక్షం ఉంటే సర్వం సిద్ధిస్తుందని భక్తుల నమ్ముతున్నారు. ఇక్కడ ప్రతి గురువారం సంధ్యాహారతితో పాటు సాయంత్రం భజన సంకీర్తనలు, దీపారాధనతో పాటు ఉదయం సుప్రభాతం, నగర సంకీర్తనలు నిర్వహిస్తున్నారు. గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలతో పాటు ఇంటింటి గృహ భజన కార్యక్రమాలు చేపడుతున్నారు. భగవాన్ సత్యసాయి జయంతిని పురస్కరించుకొని నవంబర్ 23న మందిరంలో సామూహిక వ్రతాలు, పల్లకీ సేవ, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. శివరాత్రికి పార్వతీ శంకరుని కల్యాణం కన్నుల పండువగా జరుగుతుంది., శ్రీరామనవమికి సీతారాముల కల్యాణం నిర్వహిస్తామని ఆలయ ఛైర్మన్ మహవీర్ సింగ్ తెలిపారు.

అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : ఇక్కడ భగవాన్ సత్యసాయిరాం పుట్టిన రోజు తిప్పాపూర్‌తో పాటు వెల్దూర్, తాడూర్, కొరటికల్ గ్రామాల భక్తులు సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నారు. దాతలు విరాళాలు అందిస్తే మందిరం ముందు స్లాబ్ వేయిస్తామని ఆలయ ఛైర్మన్ మహవీర్ సింగ్ తెలిపారు.

బాబా ఆశీస్సులతో గ్రామం సుభిక్షం

సత్యసాయి బాబాను దర్శించుకుంటే సకల పాపాలు నశించి భక్తుల కష్టాలు దూరమై సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారు. గ్రామం సుభిక్షంగా ఉంది.

- భానుమతి, పూజారి



ఆలయంలో శిర్డీసాయిబాబా, సత్యసాయిబాబా

సీపీఎస్ ఉద్యోగుల మహా ధర్నాను జయప్రదం చేయండి

● సీపీఎస్‌టీఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వరావు

నాగర్‌కర్నూల్ టౌన్ : సీపీఎస్ విధానం రద్దుకై సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని బోడుప్పల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎస్‌టీఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వరావు కమలేకర్ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణంలో సీపీఎస్‌టిఈఏ ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ఏకైక డిమాండ్‌తో సిపిఎస్‌టిఈఏ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. సీపీఎస్ విధానం వల్ల పదవీ విరమణ చెందిన, మరణించిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానంలో ఉన్న గ్రాట్యూటీ, డెత్ గ్రాట్యూటీ, కమ్యుటేషన్, ఫ్యామిలీ పెన్షన్, కనీస పెన్షన్, అదనపు పెన్షన్ పీఆర్సీ వర్తింపు, మెడికల్ అలవెన్స్ వంటి సౌకర్యాలు లేవన్నారు. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ చేపట్టనున్న మహా ధర్నాకు జిల్లాలోని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులందరు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్‌టిఈఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్ నారాయణరెడ్డి, సాధిక్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీధర్‌శర్మ, సత్యనారాయణరెడ్డి, గోవర్దన్, పర్వత్ రెడ్డి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల మహాధర్నా

● సారా తయారీ మానేసిన వారికి ఉపాధి కల్పించాలి ● గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్



డీటీడీఓ కార్యాలయానికి ర్యాలీగా వస్తున్న గిరిజన సంఘం నాయకులు

అమ్రాబాద్: సారా తయారీ, అమ్మకాలు మానేసిన వారిని ఆదుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో సారా తయారీ, విక్రయాలు మానేసిన వారికి ఉపాధి కల్పించాలంటూ మన్ననూర్ డీటీడీఓ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన ధర్మానాయక్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గారడి ప్రభుత్వమని, ఆయన చెప్పేదొకటి చేసేదొకటని విమర్శించారు. సారాతయారీ మానేసిన కుటుంబానికి రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి కొంత మందికి మాత్రమే అందజేసి చేతులు దులుపుకున్నారన్నారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో గిరిజన తెగల వారు సారా తయారు చేసి జీవనం సాగిస్తుండే వారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి అర్హులకు అందించకుండా పలుకుబడి ఉన్నవారికి, నాయకులకు అనుకూలంగా ఉన్నవారికే అందించారని ఆయన ఆరోపించారు. ధర్నాలో నాయకులు శంకర్‌నాయక్, మల్లేష్, శంకర్, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

అన్ని వసతులు కల్పించండి

- అచ్చంపేట నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం

ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు అన్ని వసతులు కల్పించాలంటూమంగళవారం మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సేవా సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేట నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం డీటీడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడా ద్వారా గతంలో కంటే ఎక్కువ నిధులు వచ్చే విధం గా చూడాలన్నారు. బ్యాంకులు, ఆశ్రమ పాఠశాలల్లో 4 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీఆర్టీలను తొలగించిన గిరిజనులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్, రోడ్లు వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా డీటీడీఓ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధు లు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లైతే గిరిజనులకు మ రిన్ని పథకాలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన రుణాలను గిరిజనులకు అందేలా చూస్తామన్నారు. వినితి పత్రం ఇచ్చిన వారిలో గిరిజన సేవా సంఘం అచ్చంపేట డివిజన్ కార్యదర్శి జైపాల్‌నాయక్, అధ్యక్షులు గోపాల్‌నాయక్, రాములు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లును ఆమోదించాలి

● ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి గీత



సమావేశంలో మాట్లాడుతున్న కందికొండ గీత

కందనూలు : చట్ట సభల్లో తక్షణమే మహిళా బిల్లును ఆమోదించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం జిల్లా అధ్యక్షురాలు నాగమ్మ అధ్యక్షతన పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేకపోవడంతో మహిళా బిల్లు నేటికి పార్లమెంట్ గోడలకే వేలాడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పెరుగుతున్న కుల దురహంకార హత్యలు, మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు సమాజానికి సవాలు చేస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. నూతన ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల పెరుగుతున్న నిరుద్యోగం, మహిళలకు రక్షణ లేకపోవడం వరకట్న తదితర కారణాలతో ఆడ పిల్లలను వద్దనుకునే స్థితిలో సమాజం నెట్టబడుతుందన్నారు. స్త్రీ నిష్పత్తి పడిపోతుందని ఆమె పేర్కొన్నారు. పేదరికాన్ని ఆసరాగా చేసుకొని అద్దె గర్భాల వ్యాపారం పెచ్చురిల్లుతుందన్నారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలతో మహిళలపై నేరాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వాలు తగు శ్రద్ధ పెట్టి మహిళల సమస్యలను పరిష్కరించకపోతే ఐద్వా ఆధ్వర్యంలో సమరశీల పోరాటం చేపడ్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకురాలు నిర్మల, అంబికా, లక్ష్మిప్రియ, జయలక్ష్మి, శోభ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా సదస్సును విజయవంతం చేయండి

● జిల్లా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయు) 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్ లో నిర్వహించనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.పర్వత్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని పెద్దముద్దునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సదస్సు కరపత్రాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఈశ్వర్ తో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పర్వత్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై డెబ్బై సంవత్సరాలుగా ఎస్టీయూ అలుపెరుగని పోరాటం చేస్తోందన్నారు. అప్రెంటీస్ విధానం రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్లు పోరాడి సాధించడంతో పాటు సీపీఎస్ విధానం రద్దుకు ఎస్టీయూ ముమ్మర పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 27న జిల్లా కేంద్రంలో జరిగే సదస్సుకు ఎస్టీయూ రాష్ట్ర నాయకులు భుజంగరావు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరు కానున్నారన్నారు. సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా నాయకులు ఎన్ .శ్రీనివాసులు, మురళి, మధుసూదన్ రెడ్డి, బాలాజీ, శ్రీనివాసులు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి తైక్వాండో పోటీలు

వట్టెం (బిజినేపల్లి) : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో ఈనెల 26 నుంచి హైదరాబాద్ రీజియన్ నవోదయ విద్యాలయాల తైక్వాండో పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అజీజ్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో నవోదయ విద్యాలయ సమితి హైదాబాద్ రీజన్ లోని ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, అండమాన్ వివిధ రాష్ట్రాల్లోని నవోదయ విద్యార్థులు 300 మంది పాల్గొనన్నుట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఈ.శ్రీధర్, నవోదయ విద్యాలయ సమితి హైద్రాబాద్ డివిజనల్ డిప్యూటీ కమిషనర్ యుగేందర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనసూయ ప్రారంభించనునట్లు ఆయన పేర్కొన్నారు.

కందనూలుకు..
అవార్డుల పంట

కపిలవాయి లింగమూర్తికి దేవులపల్లి పురస్కారం


అవార్డు స్వీకరిస్తున్న కపిలవాయి లింగమూర్తి

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : ప్రముఖ కవి, శిలాశాసనాలు, సాహితీ పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన ఆర్యశతకం, తిరుమలేశ శతకం, దుర్గా శతకం, కపిలవాయి గేయ ఖండికలు, కంకణ గ్రహణం, కుటుంబ గీత, శ్రీలక్ష్మీపురభజన కీర్తనలు, మహాక్షేత్రం మామ్మిళ్లపల్లి, పాలమూరు జిల్లా దేవాలయాలు, భైరవకోన మహత్యం, భాగవత కథాతత్వం, స్వర్ణ కంకణం, చూతపురి విలాసం, యక్షగానం, తడకనపల్లి రామయ్య కృతులు తదితర వంద పుస్తకాలు రచించారు. వాటిలో ఇప్పటికే 80 పుస్తకాల ప్రచురణ పూర్తయింది. ఆయన 1970లో నాగర్‌కర్నూల్ జాతీయ ఉన్నత పాఠశాలలో తెలుగు అధ్యాపక వృత్తిలో అడుగుపెట్టిన ఆయన పాలెం ఓరియంటల్ కళాశాలలోనూ పని చేస్తూ 1983లో ఉద్యోగ విరమణ చేశారు. ఈ నెల 24న హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ హాలులో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఆయన దేవులపల్లి పురస్కారాన్ని అందుకోనున్నారు.

వరించిన పురస్కారాలు

- 1995, జనవరి 16న తెలుగు విశ్వ విద్యాలయం వ్యవస్థాపక దితనోత్సవం సందర్భంగా గవర్నర్ కృష్ణకాంత్ నుంచి విశిష్ట పురస్కారం.
- 2001 సెప్టెంబర్ 13న బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం
- 2001, నవంబర్ 10న సీపీ బ్రౌన్ సాహిత్య సత్కారం.
- 2004 జనవరి 7న తెలుగు అధికార భాషా సంఘం పురస్కారం
- రాష్ట్ర ఆవిర్భావం తరవాత ఉగాది విశిష్ఠ పురస్కారం
- 2017 ఆగస్టులో దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారం

బిరుదులు

కవితా కళానిధి, పరిశోధన పంచానన, కవి కేసరి.

ఉత్తమ ఉపాధ్యాయుడు మంతటి నారాయణ

అచ్చంపేట : అచ్చంపేట మండలం పల్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మంతటి నారాయణ 2016 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. వచ్చే నెలలో దేశ రాజధాని ఢిల్లీల్లో వచ్చే నెల ఐదున ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ప్రశంసాపత్రంతో పాటు రూ.50 వేల నగదును బహుమతిగా స్వీకరించనున్నారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి నలుగురు, ఉన్నత విద్య నుంచి ముగ్గురు మొత్తం ఏడుగురు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి ఒకే ఒక్కరుగా మంతటి నారాయణ ఉండడంపై విద్యావేత్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతం మన్ననూర్ గ్రామానికి చెందిన నారాయణ ఉపాధ్యాయ వృత్తిలో అలుపెరుగని సేవలందించి జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవడంతో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది.

అవార్డుల నారాయణ

పెద్దతాండ్ర పాడులో 1988లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన నారాయణ ఇప్పటివరకు దాదాపు 20కి పైగా అవార్డులను సొంతం చేసుకున్నారు.

1. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2008
2. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు -2012
3. మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2010
4. సేవా మిత్ర లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు -2012
5. గురు బ్రహ్మ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ స్టేట్ అవార్డు -2013
6. సేవారత్న లైఫ్‌టైం అచీవ్‌మెంట్ స్టేట్ అవార్డు - 2014
7. ఇందిరా ప్రియదర్శిని నేషనల్ అవార్డు - 2012
8. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవా పురస్కారం అవార్డు - 2012
9. గ్లోబల్ పీస్ అవార్డు - 2013
10. నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు -2013
11. సర్వేపల్లి పురస్కారం - 2014
12. మథర్ థెరిస్సా నేషనల్ అవార్డు - 2014
13. విద్యా శిరోమని అవార్డు -2015
14. ఎంవీఎల్‌టీ ట్రస్ట్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ గోల్డెన్ పికాక్ అవార్డు - 2015
15. గురుదేవోభవ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ నేషనల్ అవార్డు - 2015

బాధ్యతతో పనిచేయాలి



మంతటి నారాయణ : ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేసి నాణ్యమైన విద్యనందించినప్పుడే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఏర్పడుతుంది. అందుబాటులో ఉన్న వనరులతో పాటు విద్యాభిమానుల సహకారం తీసుకొని పాఠశాలల్లో సౌకర్యాలను సమకూర్చుకుంటే బాగుంటుంది. ప్రభుత్వం అందిస్తున్న వివిధ శిక్షణలు, వసతులను సద్వినియోగం చేసుకొని అంకిత భావంతో పని చేస్తే విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందుతుంది.

వికసించిన 'పద్మ'ం



- సింగోటం సీఎస్‌సీ నిర్వాహకురాలికి కేంద్ర పురస్కారం
- ఒక నెలలో మూడు కోట్లకు లావాదేవీలు

సింగోటం (కొల్లాపూర్ రూరల్) : కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామ పంచాయతీ కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ)కు దేశవ్యాప్త గుర్తింపు లభించింది. అత్యధిక లావాదేవీలను నిర్వహించినందుకు నిర్వాకురాలు పద్మ డిజిటల్ ఎక్స్‌లెన్సీ అవార్డుకు ఎంపికయ్యారు. ఆమె మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

వేలిముద్రల ద్వారా..

సర్పంచ్ ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి సహకారంతో గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే సీఎస్‌సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా సింగోటం గ్రామస్థులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు వేలిముద్ర, ఆధార్ ద్వారా లావాదేవీలు నిర్వహించారు. పింఛన్లు, బ్యాంకు ఖాతాల నిర్వహణ, నగదు జమ, చెల్లింపులు, ఉపాధి వేతనాలు తదితర లావాదేవీలను ఆన్ లైన్లో నిర్వహించేందుకు ఈ కేంద్రం సహకరిస్తోంది. ఇలా ఒక్క నెలలోనే మూడు కోట్ల లావేదేవీలు నిర్వహించి రికార్డు సృష్టించారు. తక్కువ సమయంలో మొత్తం నాలుగున్నర కోట్ల లాదేవీలు నిర్వహించి కేంద్రం నిర్వహణలో దేశంలోనే అత్యున్నత స్థాయిలో ఇలిచారు. ఈ నేపథ్యంలో వారి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నిర్వాకురాలు పద్మను జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేశారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఐదుగురు మహిళల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన పద్మ ఒకరు కావడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 'దేశంలోనే నెంబర్ వన్' శీర్షికన గతంలో 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనాన్ని ఢిల్లీలోని సభా స్థలి వద్ద ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చాలా సంతోషంగా ఉంది

గ్రామస్థుల ఇబ్బందులు తొలగించేందుకు గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే సీఎస్‌సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ఈ కేంద్రం నుంచి గ్రామ ప్రజలకే కాకుండా బయటి ప్రాంతాల ప్రజలకు ఉచితంగా సేవలు అందుతున్నాయి. మా సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పురస్కారాన్ని అందించడం సంతోషంగా ఉంది. కేంద్రాలను ప్రోత్సహించేందుకు ఇంటర్‌నెట్ బిల్లులను, నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం భరించాలి.

- ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి, సర్పంచ్, సింగోటం

డాక్టర్ వి.జయప్రకాశ్ కు.. దాశరథి పురస్కారం



పెద్దకొత్తపల్లి : మండలంలోని దేవల్‌తిర్మలాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ వన్నోజు జయప్రకాష్ దాశరథి రంగాచార్య స్మారక పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 24న సుదరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలగాణ సాహితీ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ మేరకు ఆయనుకు తెలంగాణ తెలుగు సాహితీ అకాడమీ నుంచి ఆహ్వానపత్రం అందింది.

నిరు పేద రైతు కుటుంబం

ప్రస్తుతం మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు పండిట్‌గా పని చేస్తున్న ఆయన పేద రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు అలివేలమ్మ, వేణుగోపాల్. జయప్రకాష్ స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదువుకున్నారు. ఆరు నుంచి పదో తరగతి వరకు పెద్దకొత్తపల్లిలో చదివారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ప్రాచ్య కళాశాలలో ఇంటర్ మీడియట్‌లో చేరిన ఆయన ఎంఏ వరకు అక్కడే చదువుకున్నారు. తెలుగు పండిట్ శిక్షణను కూడా అక్కడే పూర్తి చేశారు.

దాశరథిపై విస్తృత పరిశోధన

వన్నోజు జయప్రకాశ్ దాశరథి రంగాచార్యపై పలు రచనలు చేశారు. దాశరథి సాహిత్య జీవిత ప్రస్థానం అంశంపై పరిశోధన చేసి పీహెచ్ డీ పట్టా అందుకున్నారు. విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు ఎటుకూరి ప్రసాద్, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, కేతు విశ్వనాథరెడ్డిల స్ఫూర్తితో దాశరథి రంగాచార్య నవలల పరిచయం, పరిశీలనపై పుస్తకాన్ని వెలువరించారు. తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడమీ వారికి దాశరథి రంగాచార్య మోనోగ్రాఫ్‌ను కూడా రచించారు.

గ్రామస్థుల హర్షం

వన్నోజు జయప్రకాశ్ దాశరథి రంగాచార్య పురస్కారానికి ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ వి.సత్యం, గ్రామస్థులు, స్నేహితులు, సన్నిహితులు హర్షం ప్రకటించారు. తల్లిదండ్రులు అలివేలు, వేణుగోపాల్ సంతోషం వ్యక్తం చేశారు.

ద్విచక్రవాహనాలు ఢీ
ఇద్దరికి తీవ్రగాయాలు


గాయపడిన నవీన్

ఖిల్లాఘనపురం: మండల పరిధిలోని పర్వతాపురం శివారులో గల జాలుబావి సమీపంలో ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల మేరకు.... పర్వతాపురం గ్రామానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ద్విచక్రవాహనంపై హైదరాబాద్ వెళ్లేందుకు గ్రామం నుంచి పయనమయ్యాడు. ఘనపురం నుంచి ఇదే గ్రామానికి చెందిన గొల్లనవీన్‌కుమార్ అతని స్నేహితులతో కలిసి బైక్‌పై వస్తున్నాడు. జాలుబావి సమీపంలో ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీ కొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాస్‌రెడ్డికి తొడ భాగంలో ఎముక విరిగిపోగా నవీన్‌కుమార్‌కు కుడి పాదం పూర్తి విరిగిపోయింది. చికిత్స నిమిత్తం ఇరువురిని మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తిమ్మాజిపేట తహసీల్దారుకు హరితమిత్ర అవార్డు


ఆర్‌డీవో చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న తహసీల్దారు సుదర్శన్‌రెడ్డి

తిమ్మాజిపేట: స్థానిక తహసీల్దారు సుదర్శన్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఆర్‌డీవో శ్రీనివాసులు హరితమిత్ర అవార్డును అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిహారం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మొక్కలు నాటడంలో కృషి చేసినందకుగాను అటవీశాఖ అధికారులు ఈ అవార్డును ఆర్‌డిఓ చేతుల మీదుగా ఇప్పించారు. తహసీల్దారుగా వచ్చిన కొద్ది నెలల్లోనే ఆయనకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. హరిత హారంలో మొక్కలు నాటి, తనకు ఈ అవార్డు రావడంలో సహకరించిన మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంప్లాయీస్ యూనియన్ రిలే నిరాహార దీక్ష

వనపర్తిటౌన్: ఆర్‌టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్‌టీసీ డిపో ముందు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కార్యదర్శి జేవి. స్వామి రీజనల్ నాయకులు శ్రీకృష్ణలు మాట్లాడుతూ 1.4.2017 నుంచి రావాల్సిన పేస్కేల్ వెంటనే అమలు చేయాలని పేస్కేల్ జరిగే లోపల ఐఆర్ 30శాతం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఇవ్వాల్సిన యూనిఫాం వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో రవి, తిరుపతి, వివి రెడ్డి, సివి. రెడ్డి, నాగయ్యలు పాల్గొన్నారు.


దీక్షలో కూర్చున్న ఆర్‌టీసీ కార్మికులు

ఆంధ్రజ్యోతి
5
కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ । బుధవారం 23 ఆగస్టు 2017
కల్వకుర్తి । ఊర్కొండ । వెల్దండ । వంగూరు । చారకొండ

ముస్లింలను మభ్యపెడుతున్న కేసీఆర్

కల్వకుర్తి రూరల్: మూడున్నర ఏళ్లుగా ముస్లింలను మభ్యపెడుతూ కేసీఆర్ కాలం వెల్లదీస్తున్నాడని ఉమ్మడి జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ నిజాముద్దీన్ ఆరోపించారు. గతంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఉండగా ఓట్ల కోసం 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని వాగ్దానం చేసి ఎన్నికల్లో గెలుపొందాడని, తర్వాత ముస్లిం సంక్షేమాన్ని ముఖ్యమంత్రి విస్మరించారని ఆరోపించారు.

సినిమా గైడ్

పార్థసారథి- నేను రాజు నేనే మంత్రి
అశోక - లై
నేషనల్ -జయ జానకి నాయక

ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకా వేయించాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు



టీకా కార్యక్రమంపై ఆరా తీస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

కల్వకుర్తి రూరల్: చిన్నారులకు ఎంఆర్ టీకాలను వేయించి ప్రాణాంతక వ్యాధులైన మీజిల్స్, రుబెల్లాను తరిమికొట్టాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు అన్నారు. మంగళవారం లింగసానిపల్లి, పంజుగుల, తర్నికల్, ఎల్లికల్ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు వైద్య సిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల చిన్నారులను ముందుగా పరీక్షించిన తర్వాతే టీకాలను వేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు బాబర్, డాక్యా, సిబ్బంది బలరాం మెగావత్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

● **వంగూరు/ఊర్కొండ:** వంగూరు మండలం కొండారెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులకు మంగళవారం వైద్య సిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లింగమయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఊర్కొండ మండలం ఇప్పపాడు, నర్సంపల్లి, జగన్‌బోయిన్‌పల్లి గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్ వ్యాక్సిన్ పంపిణీ చేశారు.

షాపింగ్ కాంప్లెక్స్‌కు రూ.25 లక్షల మంజూరు

కల్వకుర్తిఅర్బన్: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రూ.కోటితో నిర్మించనున్న ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు మొదటి విడతగా రూ.25 లక్షలు మంజూరు చేయించారు. దీనిపై మంగళవారం మాజీ ఎంపీటీసీ రాంపర్వతాలు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బుసాయన్న మాదిగ హర్షం వ్యక్తం చేశారు.

పీఆర్‌టీయూ సభ్యత్వాలు ప్రారంభం

చారకొండ: మండలంలోని చారకొండ, జూపల్లి, గోకారం, తుర్కలపల్లి, తిమ్మాయిపల్లి, సారబండతండా, శిర్సనగండ్ల, మర్రిపల్లి గ్రామాల పాఠశాలల్లో మంగళవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును ఆ సంఘం రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు తుమ్మల సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందుంటుందని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, గ్రాట్యుటీ అమలుచేసి కారుణ్య నియామకాలు చేపట్టాలని, డీఎస్సీ విడుదల చేయాలని కోరారు.

సామూహిక సెలవుకు మద్దతు: సెప్టెంబర్ 1న టీఎస్ సీపీఎస్ఈఏ తలపెట్టిన సామూహిక సెలవులకు పీఆర్‌టీయూ టీఎస్ చారకొండ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శాయిని శ్రీను, జమ్మికింది కాట మయ్య గౌడ్ సంపూర్ణ మద్దతు తెలిపారు.

పోస్టల్ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

వెల్దండ/వంగూరు: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పోస్టల్(డాక్) ఉద్యోగులు చేపడుతున్న సమ్మె మంగళవారం ఏడోరోజుకు చేరింది. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, 8 గంటలు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డాక్ ఉద్యోగులు పుష్పగిరిరావు, రాజేందర్‌రెడ్డి, రతన్ పాల్గొన్నారు. వంగూరులోనూ సిబ్బంది సమ్మె చేశారు.

నేడు ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరం

కల్వకుర్తిఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, కల్వకుర్తి వాసవీక్లబ్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, రాంరెడ్డి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వాసవీక్లబ్ కల్వకుర్తిశాఖ అధ్యక్షుడు గోపాల్ తెలిపారు. పరీక్షలు చేసి శుక్లాలు ఉన్న వారికి ఆపరేషన్లు చేయిస్తామన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

వంగూరు: రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీపీ భాగ్యలక్ష్మి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గణేష్‌రావులు అన్నారు. మంగళవారం వారు వంగూరులో విలేకరులతో మాట్లాడుతూ మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులకు పూర్వవైభవం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. పేదలకు ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, రైతులకు రుణ మాఫీ తదితర పథకాలతో అందరినీ ఆదుకుంటున్నదని తెలిపారు.

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

● స్వచ్ఛందంగా 102 మంది రక్తదానం ● ఘనంగా జూలూరి రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

కల్వకుర్తిఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కల్వకుర్తి వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం, లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 102 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రమేష్‌బాబు మాట్లాడుతూ... రక్తదాతలందరూ ప్రాణదాతలేనని అన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలను విడనాడి యువత, మానవతావాదులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృత పర్చేందుకు వాసవీ క్లబ్‌లు నడుం బిగించాయని తెలిపారు. శిబిరాన్ని డీఎస్‌పీ మోహన్‌బాబు దంపతులు, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ చెన్నకేశవరెడ్డి సందర్శించారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రమేష్‌బాబు

పీబీఎస్ వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ

జూలూరి రమేష్‌బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పీబీఎస్ వృద్ధాశ్రమంలో కేక్‌కట్ చేసి వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. వాసవీ భవన్‌లో వాసవీక్లబ్ సభ్యులు కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కోశాధికారి కలిమిచర్ల రమేష్, వాసవీక్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కలిమిచర్ల గోపాల్, కోశాధికారి ప్రభాకర్, ఆర్యవైశ్య చైతన్యసదస్సు కన్వీనర్ దాచేపల్లి శ్రీనివాసులు (శివాలయం), ఆర్యవైశ్య చైతన్య సదస్సు కో కన్వీనర్ వాన శేఖర్, వాసవీ నేతలు ముత్యాలు, శ్రీనివాసులు (డీఆర్ కే), ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు కొండూర్ గోవర్ధన్, వాసవీక్లబ్ జోన్ చైర్మన్ లీలా లింగం పాల్గొన్నారు.

వెల్దండ: వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ జూలూరి రమేష్ బాబు జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి స్థానికులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వాసవీక్లబ్ అధ్యక్షుడు పూరిరమేష్, సభ్యులు వజ్రలింగం, రాజయ్య, ఉప్పుశ్రీను, సంతోష్, శివ పాల్గొన్నారు.

తిమ్మరాశిపల్లిలో..

కల్వకుర్తి రూరల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మరాశిపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శివరాం గ్రామస్థులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

ఎస్‌ఎంసీ చైర్మన్ ఎన్నిక

చారకొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ శిల్ప దేవిలాల్, హెచ్‌ఎం రుద్రసాంబయ్య, ఉప సర్పంచ్ పద్మవెంకట్‌గౌడ్‌ల అధ్యక్షతన మంగళవారం ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ఎస్ఎంసీ చైర్మన్ జంతుక రాములమ్మ కూతురు పాఠశాల నుంచి టీసీ తీసుకొని వెళ్లడంతో ఆమె స్థానంలో నూతనంగా చైర్మన్, వైస్‌చైర్మన్లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ ముకురాల గ్రామ కమిటీ ఎన్నిక

కల్వకుర్తిరూరల్: మండలంలోని ముకురాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ కమిటీని జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా పరుసరాములు, స్వామి, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, పరమరాములతో పాటు 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్, శ్రీపతి, తిరుపతిరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకోం..

కల్వకుర్తి రూరల్ : మంత్రి జూపల్లిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే వంశీకి లేదని, చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకోమని టీఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, సర్పంచులు దామోదర్‌గౌడ్, గుమ్మకొండ రాములు, రాకేష్‌శర్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూపల్లి తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేశాడని, కరుడుకట్టిన సమైక్యవాదిగా ముద్ర పడ్డ వంశీచంద్‌రెడ్డి నేడు జూపల్లిని విమర్శించడం సరికాదన్నారు.

నేడు బీజేపీ బూత్ కమిటీ సమావేశం

వెల్దండ : మండల కేంద్రం సమీపంలోని తోటేటి చెన్నారెడ్డిగార్డెన్‌లో బుధవారం ఉదయం బీజేపీ మండల స్థాయి బూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు జూలూరి బాలస్వామి తెలిపారు. సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు నాగం జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

నీరో..రామచంద్రా..

వంగూరు: గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని తుమ్మలపల్లి గ్రామస్థులు రోడ్డెక్కారు. ఆదర్శ జననీ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో ధర్నా చేపట్టారు. యూత్ నాయకులు వెంకట్, రమేష్‌లు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిపినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. గత్యంతరం లేక వ్యవసాయ బోరుబావులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తాగునీటి ఇబ్బందులు తీర్చాలని కోరుతూ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహేష్, జలందర్, సాయిలు, మదన్ ఉన్నారు.



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న యువకులు

జూపల్లిని విమర్శించడం తగదు

కల్వకుర్తిఅర్బన్: జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావును విమర్శించే స్థాయి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డికి లేదని కల్వకుర్తి టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, టీఆర్ఎస్ సర్పంచులు రాములు, దామోదర్‌గౌడ్, రాకేష్‌శర్మలు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వారు విలేకరులతో మాట్లాడారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కావడానికి మంత్రి జూపల్లి కృష్ణా రావు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో లగడపాటికి అనుకూలంగా ఉండి ఉద్యమాన్ని నీరుగార్చిన వంశీచంద్‌రెడ్డికి మంత్రిని విమర్శించే అర్హత లేదన్నారు. తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

● డీఎస్పీ రమాకాంతరావు

చారకొండ: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని డీఎస్పీ రమాకాంతరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ పోచయ్యతో కలిసి ఆయన మామిడి మొక్కలను నాటారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా మారితే మంచిగా వర్షాలు కురుస్తాయని, పండ్లు, ఆక్సిజన్, నీడనిస్తాయని అన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు తిరుపతి రావు, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు మోతీలాల్, రవి పాల్గొన్నారు.



చారకొండ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కలు నాటినీళ్లు పోస్తున్న డీఎస్పీ రమాకాంతరావు

హరిత తెలంగాణ సాధిద్దాం

కల్వకుర్తిరూరల్: మండలంలోని లింగసానిపల్లి, సుద్దకల్ గ్రామాల్లో మంగళవారం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ ద్వారా జలందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామస్థులు, ఉపాధి కూలీలలతో కలిసి 700 మొక్కలను నాటారు. యువత పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై మొక్కలను సంరక్షించే బాధ్యతను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు.

'మహాసభను విజయవంతం చేయండి'

ఉప్పునుంతల: సీపీఎస్ విధానం రద్దు చేయాలంటూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో చేపట్టనున్న మహాసభను విజయవంతం చేయాలని సీపీఎస్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. సీపీఎస్ విధానం రద్దు, పాత పెన్షన్ విధానం అమలు కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మహాసభకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌నారాయణరెడ్డి, అనురాధ, కమలేకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

అచ్చంపేట అర్బన్: గ్రామీణ ప్రాంత తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె7వ రోజు కొనసాగింది. సమ్మెల్లో భాగంగా మంగళవారం తపాల ఉద్యోగులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెలో పాల్గొన్న ఏఐజీడీఎస్‌యూ వనపర్తి డివిజన్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడుతూ డిల్లీ, మద్రాసు, కోర్టులు ఇచ్చిన తీర్పులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసి తపాల ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. 1-1-2004 ముందు నియామకమైన జీడీఎస్‌లకు పెన్షన్ ఇవ్వాలన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు 8 గంటలు పని కల్పించి వారికి సివిల్ సర్వెంట్ల హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేదింపులు నిలిపివేయాలన్నారు. తపాల ఉద్యోగుల సమ్మెకు వివిధ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో రాము, వెంకటయ్య, బాలాజీ, జాంహంగీర్, దేవేందర్, కురుమూర్తి, రమేష్, ఈశ్వరయ్య, పవన్, నవీన్, దాస్యా, గాంగ్యా, దేవేందర్, సురేష్, పవన్, శ్రీలత, ఊర్మిళ, హరి, రశీద్, ముస్తఫా, బచ్చన్న, రాజేశ్వర్‌రెడ్డి, సుబాన్, కార్తీక్ పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

అమ్రాబాద్: మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామస్థులు మంగళవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనం కుండలను అలంకరించుకొని డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఊరేగుతూ అంకాలమ్మ, పోచమ్మ ఆలయాలకు చేరుకొన్న అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బల్మూర్: మండల పరిధిలోని మంగళికుంట గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పరుశరాములు అధ్యక్షతన జిల్లా ఇన్‌చార్జీ కే. మస్తాన్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ మాదిగ జాతికి అందాల్సిన ఫలాల కోసం పోరాటం చేస్తున్నారని, ఆయన బాటలోనే ప్రతి మాదిగ కొనసాగాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను అమలు చేసేంత వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఇన్‌చార్జీ అంతటి మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి గూట విజయ్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇంచార్జీ కాశీం, నాయకులు రంజిత్, ఉస్సేన్, లక్ష్మేశ్వర్, తిరుపతయ్య, గణేష్, నిరంజన్, పరుషరాం, రాజు పాల్గొన్నారు.

27న ఎస్టీయూ ఆవిర్భావోత్సవం

అచ్చంపేట: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరీ గార్డెన్‌లో ఈ నెల 27న ఎస్టీయూ 70వ ఆవిర్భావోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుదర్శన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సభ్యత్వ నమోదు: ఉప్పునుంతల మండలంలోని కాంసానిపల్లి, వెల్టూర్, పెనిమిళ్ల, కొరటికల్, ఉప్పునుంతల తదితర పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి విక్రమ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సింగోటం, పి.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే.. చిత్తడే

- కాలినడకకు తప్పని తిప్పలు
- ఇబ్బందుల్లో కాలనీవాసులు



10వ వార్డులోని అంతర్గత రోడ్డు ఇలా..

అమ్రాబాద్: చినుకు పడితే ఇంటి బయట కాలు కూడా పెట్టలేక పోతున్నామని మండల పరిధిలోని మన్ననూర్ గ్రామ పంచాయతీ 10వ వార్డు వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని అంతర్గత రోడ్లు సీసీకి నోచుకోక పోవడంతో చిన్నపాటి వర్షం వచ్చినా బురదమయంగా మారి నడవలేక పోతున్నామంటున్నారు. దీనికి తోడు డ్రైనేజీలను కూడా శుభ్ర పరచక పోవడంతో చెత్తా చెదారం పేరుకు పోయి మురుగునీరు రోడ్లపై పారుతుండడంతో వృద్ధులు, పిల్లలు నడవ లేక జారి పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్గత రోడ్లు సీసీ వేయాలని, డ్రైనేజీలను శుభ్రపరచాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించు కున్నా పట్టించుకోవడం లేదని, కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంతర్గత రోడ్లతో పాటు డ్రైనేజీలను శుభ్రం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించండి



ఈ కాలనీతో పాటు గ్రామంలో అనేక వాడలలో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. 10వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి లేక పోతే ఆందోళన చేస్తాం.

- చెవ్వ బాలస్వామి, కాలనీవాసి

చిన్నపాటి వర్షానికే..



చిన్నపాటి వర్షం వస్తే రోడ్లనీ బురదగా మారి నడవలేక పోతున్నాం. దీనికి తోడు డ్రైనేజీలు లేక దుర్వాసన వస్తోంది. సర్పంచ్ అధికారులు స్పందించి అంతర్గత రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి తాగునీటి సమస్యను పరిష్కరించండి.

- రాంమూర్తి, కాలనీవాసి

సైనికుల్లా పనిచేయాలి

కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న వంశీకృష్ణ

అమ్రాబాద్: ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసినప్పుడే విజయం సాధించడం సులభమవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలం మన్ననూర్ వనమాలిక అతిథి గృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు కష్టపడినప్పుడే పదవులు అందుతాయన్నారు. త్వరలోనే కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల 5 వరకు బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి డిల్లీ బృందం ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు కలిగిన పార్టీ కాంగ్రెస్ అని, లక్ష్యం, దిశానిర్దేశ్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పంబలి బుచ్చయ్య, వైస్ ఎంపీపీ శోభ, డీసీసీ కార్యదర్శి రేణయ్య, యూత్ నాయకుడు చత్రునాయక్, ఎంపీటీసీ వెంకటమ్మ, అలివేళ, బాల్‌సాయిలు, విజ్జప్ప, హరినారాయణ, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ లాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వీఆర్వోకు సన్మానం

అమ్రాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ అవార్డు అందుకున్న మండల పరిధిలోని మన్ననూర్ వీఆర్వో వెంకటయ్యను మంగళవారం వైస్‌ఎంపీపీ సంబు శోభ, గ్రామస్థులు, కృష్ణయ్య, కొండపల్లి వెంకటయ్య, బిల్లకంటి రమేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడి ఎంపికపై హర్షం

అమ్రాబాద్: మండల పరిధిలోని మన్ననూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మంతటి నారాయణకు కేంద్ర ప్రభుత్వ ఉత్తమ జాతీయ పురస్కారానికి ఎంపిక కావడంపై డీటీఎఫ్ మండల అధ్యక్షుడు పాండయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు మల్లికార్జున్ రావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్, నారాయణ, దశరథం లింగారెడ్డి మల్లేష్, రామస్వామి, భరత్‌కుమార్, లాల్‌సింగ్, సుబ్బదాస్, మోతీరాం, తులసీరాం మంగళవారం వేర్వేరు ప్రకటనలలో హర్షం వ్యక్తం చేశారు. నారాయణ ఉత్తమ ఉపాధ్యాయుడిగా జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఎంపిక కావడంతో పాటు మరిన్ని అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

బ్యాంకర్ల సమ్మె

తిమ్మాజిపేట: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ మంగళవారం బ్యాంకు సిబ్బంది సమ్మె చేపట్టారు. దీంతో మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు మూసి ఉంచారు. బ్యాంకు మూసి వేయడంతో బ్యాంకు పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బ్యాంకు ఉంటుందని మారుమూల గ్రామాల నుండి వచ్చిన వారు, ఒకరోజు ముందే చెప్పవచ్చు కదా అంటూ తమ ఇండ్లకు తిరిగి వెళ్లిపోయారు. బ్యాంకులను ప్రైవేటు పరం చేయవద్దు, బ్యాంకు చార్జీలు పెంచొద్దు, ప్రతిపాదిత ఎఫ్‌ఆర్‌డిఐ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్లతో సమ్మె చేపట్టినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు.

సినిమా గైడ్



శ్రీసత్యలక్ష్మి: లై
శ్రీసాయిరాం: జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీప్రసన్న గ్యాస్ ఏజెన్సీ
భారత్ గ్యాస్ అచ్చంపేట.
ఫోన్ : 9441783722
22వ తేదిన బుక్ చేసుకున్న వారికి 23న సిలిండర్లు పంపిణీ చేస్తారు.

ఇంటర్వ్యూ

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి

- సీడీపీఓ దమయంతి



అచ్చంపేట అర్బన్: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

మీ పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నాయి ?

అచ్చంపేట, అమ్రాబాద్, పదర మండలాలు ఉన్నాయి.

మూడు మండలాల్లో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి ?

మూడు మండలాల్లో 195 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో 138 పెద్ద , 57 మినీ కేంద్రాలు ఉన్నాయి.

ఎంతమంది అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు ?

పెద్ద అంగన్‌వాడీ కేంద్రాల్లో 132 మంది, మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో 45 మంది టీచర్లు ఉన్నారు. పెద్ద అంగన్‌వాడీ కేంద్రాలలో 6పోస్టులు, మినీ అంగన్‌వాడీ కేంద్రంలో 12 పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి.

మూడు మండలాల అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఎంతమంది బాలింతలు, గర్భిణులు ఉన్నారు ?

బాలింతలు 891మంది, గర్భిణులు 825మంది ఉన్నారు.

195 కేంద్రాల్లో ఎంతమంది పిల్లలు ఉన్నారు ?

0నుడి1 సంవత్సరం పిల్లలు 1,092 మంది, 1నుండి 3 సంవత్సరాల పిల్లలు 2,865మంది, 3నుండి6 సంవత్సరాల పిల్లలు 2,477 మంది పిల్లలు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఎన్ని, అద్దె భవనాలు ఎన్ని ఉన్నాయి ?

మూడు మండలాల్లో సొంత భవనాలు 83, అద్దె భవనాలు 75, అద్దెలేని భవనాలు 37 ఉన్నాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించు తాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపిం చాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిప రంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నా రులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుం టారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభి స్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియ తముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహి తులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాద లకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజ నాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితా లను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందో ళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మన సును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవి క్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమి త్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

క్రమశిక్షణతో మెలగాలి

- ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. అశోక్‌రెడ్డి
- ప్రారంభమైన ప్రథమ సంవత్సరం తరగతులు



మాట్లాడుతున్న డా. అశోక్‌రెడ్డి

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలోకి అడుగుపెట్టిన మెడికో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఇష్టపడి చదివితేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ డా.అశోక్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మంగళ వారం ఓరియంటేషన్ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మొట్టమొదటి వైద్య కళాశాల ఇదని, రాష్ట్రంలో ఎన్నో వైద్య కళాశాలలున్నప్పటికీ తమ కళాశా లను ఎంపిక చేసుకోవడంపై విద్యార్థులకు కృతజ్ఞ తలు తెలిపారు. బాగా చదువుకొని అటు కళాశా లకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషన్ మాట్లాడుతూ వైద్య వృత్తి సేవాదృక్పథంతో ముడిపడి ఉందని, ధనార్జన కాకుండా సేవ చేయాలనే భావన ఉన్న వారే ఈ వృత్తికి అర్హులన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రిన్సిపాల్ డా.సునందిని, అకడ మిక్ వైస్ ప్రిన్సిపాల్ డా.ఉషారాణి, బయోకెమిస్ట్రీ హెచ్ వోడీ డా.సుజాతరాణి, అనాటమి హెచ్ వోడీ డా.నవకళ్యాణి, కమ్యూనిటీ మెడిసిన్ డా.కిరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

● ప్రారంభమైన ప్రథమ సంవత్సరం తరగ తులు...: ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం నుంచి తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమా న్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందు గా ముఖ్య అతిథులు జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులతో హిప్పోక్రెటిక్ ప్రమాణం చేయించారు. కుల, మత, వర్గ, లింగ బేధాలేకుం డా సేవా దృక్పథంతో పనిచేస్తామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. కళాశాలకు సంబంధిం చిన అంశాలను కమ్యూనిటీ మెడిసిన్ డా. కిరణ్ వివరించారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి



ఆనంద్ (ఫైల్)

వనపర్తి: తెలుగు పద్యం నేర్చుకోకపోవ డంతో ఉపాధ్యాయుడు మందలిస్తూ కొట్ట డంతో ఈ నెల 17న కిరోసిన్ పోసుకొని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం శేరిపల్లికి చెందిన 3వ తరగతి విద్యార్థి ఆనంద్(11) చికిత్స పొందుతూ మృతిచెందాడు. 4 రోజులు పాటు మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. కాగా బాలుడికి 80శాతం కాలిన గాయాలు కావడంతో పరిస్థితి విషమిం చింది. దీంతో రెండు రోజుల క్రితం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. సోమవారం అర్ధ రాత్రి ఆనంద్ మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. దీంతో శేరిపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. కాగా జిల్లా విద్యాధికా రి సుశీందర్‌రావు, ఆర్డీవో చంద్రారెడ్డి బా లుడి తల్లిదండ్రులను పరామర్శించి, కు టుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చా రు. దీనిలో భాగంగా ప్రభుత్వం నుంచి రూ. లక్ష, 50వేలు ఎక్స్‌గ్రేషియా, మృతుడి సోదరుడికి విద్యావలంటీర్‌గా అవకాశం కల్పిస్తా మన్నారు. తల్లిదండ్రుల విన్నపం మేరకు గొర్రెల పథకంలో రెండు యూనిట్లు మంజూరు చేయడా నికి అధికారులు అంగీకరించారు.

విద్యుత్ కార్మికుల ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న రాంచందర్‌నాయక్

పాలమూరు: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మి కులందరు నిజం తెలుసుకుని సంఘం నాయకుడి ని ఎన్నుకోవాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 1104 అధ్యక్షుడు రాంచందర్‌నాయక్ పిలుపునిచ్చా రు. మంగళవారం మహబూబ్‌నగర్‌లో కేంద్రంలో ని విద్యుత్ భవన్ దగ్గర 200మందితో చేపట్టిన కా ర్మికులర్యాలీని ఆయన జెండాఊపి ప్రారంభించా రు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ ప్రభ త్వం విద్యుత్ సంస్థల పరిరక్షణతోపాటు, కార్మికుల కు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అన్ని విభాగా ల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, పొరుగుసే వల సిబ్బందిని క్రమబద్ధీకరించాలన్నారు. సకాలం లో 2018నూతన వేతనాల సాధనతోపాటు ఒకే సంస్థలో పనిచేసే ఉద్యోగులందరికి ఒకేమాస్టర్ స్కేల్ వర్తింపచేయాలన్నారు. ఎన్నో ఏళ్లనుంచి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీ కరించాలని టీటీఎస్‌ను ఏర్పాటు చేసి ఐక్యపోరా టం చేసిన ఘనత 1104యూనియన్ కే దక్కింద న్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్మికసం ఘాలతో కార్మికులకు నష్టం ఉందన్నారు. ర్యాలీలో రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు పాండునాయక్, శ్రీనివాసులు, స్వామి, కె.విజయభాస్కర్, సాయి కృష్ణ, బి.మురళీధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో కండక్టర్ మృతి



సీటులోనే చనిపోయిన కృష్ణకుమార్

మహబూబ్‌నగర్ టౌన్: నాగర్‌కర్నూల్ ఆర్టీసీ బస్సులో మంగళవారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహించే కృష్ణకుమార్ మృ తి చెందాడు. కృష్ణకుమార్ నాగర్‌కర్నూల్‌లో బస్సు ఎక్కి, మహబూబ్‌నగర్ వచ్చాడు. బస్సు బస్టాండ్ కు చేరిన తర్వాత ప్రయాణికులందరు దిగినా ఇత ను దిగకపోవడంతో నాగర్‌కర్నూల్ డిపో బస్సు కండక్టర్ సునంద లేపేందుకు ప్రయత్నించగా కద లకపోవడంతో డ్రైవర్ చంద్రశేఖర్‌రెడ్డికి తెల్పగా ఆయన వచ్చి చూసి కృష్ణకుమార్ గుండెపోటుతో చనిపోయి ఉంటాడని నిర్ధయించుకొని మహబూ బ్‌నగర్ డీఎంకు తెలిపారు. అనంతరం స్థానిక రెండవ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీ సులు కేసునమోదు చేసుకొని జిల్లా ఆస్పత్రికి తర లించారు. కృష్ణకుమార్ స్వగ్రామం వీపనగండ్ల మండలమని షాద్‌నగర్ లో ఉద్యోగం చేస్తున్నా డని వారం సెలవుఉండడంతో సొంతూరు వచ్చా డని ఆ రోగ్యం బాగాలేక పోవడం తో ఆస్పత్రిలో చూపించుకోవాలనే ఉద్దేశంతో మ హబూబ్‌నగర్ వెళ్లినట్లు బంధువులు పేర్కొన్నారు.

రైలు కింద పడి యువకుడి మృతి



గుర్తు తెలియని యువకుడి మృతదేహం

గద్వాలక్రైం : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మంగళ వారం రైలు కింద పడి గుర్తుతెలి యని యువకుడు మృతి చెందిన ట్లు రైల్వేహెడ్‌కానిస్టేబుల్ ముజ బూర్ రహిమాన్ తెలిపారు. ఆయన కథనం మేరకు. గద్వాల పట్టణంలోని హౌసింగ్ బోర్డుకు కొంతదూరంలో మంగళవారం రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు మృతి చెందాడన్నారు. మృతుడి వయసు దాదాపు 25 సంవత్సరాలుంటుందన్నారు. వివరా లకై తమను (9966444427) సంప్రదించాలని ఆయన కోరారు.

మిషన్ భగీరథ పనుల్లో వ్యక్తి మృతి



సోనుయాదవ్ మృతదేహం

కల్వకుర్తి రూరల్ : మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో ప్రమా దవశాత్తు పైప్ మీద పడటంతో క్రేన్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన మంగళవారం నాగర్‌కర్నూల్‌జిల్లా కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలో చోటు చేసుకుంది. కల్వకుర్తి ఎస్ఐ డి.జలందర్‌రెడ్డి వివరా ల మేరకు ఉత్తరప్రదేశ్‌లోని నవీనగర్‌మెడిపూర్ ప్రాంతానికి చెందిన సోను యాదవ్(30) సాయి బాలాజీ ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్‌లో క్రేన్ ఆపరేటర్‌గా పనిస్తున్నాడు. మంగళవారం ప్రమాదవశాత్తు పైప్‌లైన్ పనుల్లో భాగంగా పైప్ సోనుయాదవ్ తలపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు. పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పీఎల్ఆర్ పథకాన్ని విభజించాలి

- పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

నారాయణపేటటౌన్: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథ కాన్ని రెండుగా విభజించి, పాలమూరు ఎత్తిపోతలను ఫేజ్ -1 కిం ద చేపట్టాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం.రా ఘవాచారి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం మహబూ బ్‌నగర్‌జిల్లా నారాయణపేటలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి సరాఫ్ కృష్ణ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్థలం మా ర్చి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్ -2 గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంచేసి భూముల ముంపును నివారించి రైతాంగాన్ని కాపాడాలన్నారు. పాలమూరు పథకంలో నార్లపూర్ నుంచి డిండి పేరిట నీటిని తరలించడాన్ని ఆపాలని, కృష్ణానీరు తర లించడం అవసరమైతే శ్రీశైలంకన్నా నాగార్జున సాగర్‌లో ఎక్కువ నీ రుంటుంది కనుక అక్కడినుంచే నల్గొండకు తరలించాలన్నారు. నిర్మాణం చివర్లలో ఉన్న కల్వకుర్తి భీమా, నెట్టెంపాడ్, కోయిల్ సాగ ర్ పథకాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. కృష్ణా నీటిని రాష్ట్రంలో మళ్లీ పంచి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు తగిన వాటా కల్పించడంతోపాటు అమలు కోసం చట్టబద్ధ వ్యవస్థను ఏర్పాటు చే యాలన్నారు. పాత ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయకుండా కొత్త పథకం స్థల మార్పిడిచేసి అనేక వివాదాలు, సమస్యలు, ఆందోళనకరపరిస్థితులను ప్రభుత్వమే కల్పించిందన్నా రు. నారాయణపేట రైతాంగం సాధించుకున్న జీఓ 69ను అమలు పరచాలని పోరాడుతున్నారన్నారు. సాగునీటి వివరాల ప్రకారంగా నల్గొండ జిల్లాకు ఎక్కువ నీరందించింది. సాగునీరందే భూముల శాతం 41కాగా నల్గొండ జిల్లాలో 75శాతం భూమికి నీటిని అంది స్తుంది. అదే రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలకు కాగితాల మీద 21, 13 శాతం భూములకు నీటిని అందిస్తున్నట్లు సృష్టిస్తున్నా రన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఈనెల 28న ధర్నాలు చేపట్టడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో సరాఫ్ కృష్ణ, జిల్లా సాధన సమితి కన్వీనర్ మనోహర్ గౌడ్, కృష్ణ భగవాన్ , సీపీఐ, సీపీఎం నాయకులు రాము, కాశీనాథ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడాపోటీలు

కోడేరు: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పీఈటీ కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14నుంచి 17 ఏళ్లలోపు బాల, బాలికలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్ : 9000101488
వ్యవసాయాధికారి: 7288894354
ఎంపీడీఓ: 8008377455
ట్రాన్స్కో ఏఈ: 9440813494
పంచాయతీ కమిషనర్ 9951524815
సీఐ: 9440795725
ఎస్ఐ: 9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ కోట్ల సురేందర్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో ఆటల పోటీలను సర్పంచ్ కోట్ల సురేందర్ ప్రారంభించారు. ఈ ఆటల పోటీల్లో కొండూరు, జటప్రోల్, గోపాలపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్రశ్రీను, కృపవరం, ఉపాధ్యాయులు సురేందర్‌గౌడ్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

వారధి.. ఏడీ కట్టే సారథి!

- ఎంగంపల్లి వాగుపై ప్రజల కష్టాలు

పెంట్లవెల్లి: ఎంగంపల్లి వాగుపై వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నా పట్టించుకునే నాథుడే కనిపించడంలేదు. దీంతో ఆ రహదారిపై వంతెన లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు గ్రామీణులు. అధికారులు, పాలకులు అదే రహదారిపై తిరుగుతున్నా వంతెన గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. వర్షాలకు వాగులు పొంగితే గ్రామాల నుంచి మండల కేంద్రానికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి పోవాల్సి వస్తోందంటున్నారు. మండల కేంద్రానికి సమీపంలో మల్లేశ్వరం, ఎంగంపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో ఏండ్ల తరబడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వాగుపై శ్రీవారి సముద్రం నుంచి విడుదలయ్యే నీరు వేసవి, వర్షాకాలం అన్న తేడా లేకుండా నిత్యం రహదారిపై పారడంతో పాకర ఏర్పడి పాదచారులు, వాహదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అలాగే పంట పొలాలకు వెళ్లే రైతులు రాత్రి వేళల్లో పారుతున్న నీటిపై నడుచుకుంటు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా చొరవచూపి తమ కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న వాగు నీరు

వంతెన నిర్మించాలి



రహదారిపై వంతెన లేకపోవడంతో పంట పొలాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లాలి.శ్రీవారి సముద్రం నుంచి నిత్యం రోడ్డుపై నీరు పారడంతో పొలం దగ్గరకు పోయేందుకు, వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులువంతెన నిర్మించాలి.

- ఎర్ర శ్రీను

వర్షం వస్తే ఇబ్బంది



వర్షాకాలం వచ్చిందంటే మండల కేంద్రానికి వెళ్లాలంటే వంతెన ఎత్తు లేకపోవడంతో రోడ్డుపై పారుతున్న నీటి వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. చాలాసార్లు రోడ్డుపై ఉన్న గుంతలు కనపడక ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి.

- హరిప్రసాద్, మల్లేశ్వరం

సోమశిలలో రజక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



కేతూరి నారాయణ

సోమశిల(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని సోమశిల గ్రామంలో మంగళవారం రజక సంఘం నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇటిక్యాల బండాలయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నరసింహల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కేతూరి నారాయణ, ఉపాధ్యక్షుడిగా చిన్న వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా చిన్న, ప్రచార కార్యదర్శిగా రాజశేఖర్, కార్యదర్శులుగా రాములు, వెంకటన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేతూరి నారాయణ మాట్లాడుతూ రజకులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో రజకులకు పెద్దపీట వేయాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్



చంద్రశేఖర్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న గాజుల శ్రీనివాస్‌గౌడ్

పెద్దకొత్తపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కట్టా చంద్రశేఖర్ గౌడ్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచినందుకు బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, నగేష్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల రిలే దీక్ష

కొల్లాపూర్ రూరల్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కొల్లాపూర్ డిపో ముందు ఆవరణలో ఒక రోజు రిలే దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. మహిళా సిబ్బందికి ప్రత్యేక చార్ట్‌ను రూపొందించాలని పేర్కొన్నారు. అలాగే అద్దె బస్సులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో డిపో కార్యదర్శి శశిగౌడ్, కృష్ణానాయక్, వెంకటస్వామి, ఖాజ, ఘని, సాయి, ఈశ్వర్, రహమాన్, రవిందర్, కురుమయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గాయకుడు, రచయిత ముస్తఖీమ్‌కు సన్మానం



ముస్తఖీమ్‌ను సన్మానిస్తున్న సిధారెడ్డి

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ పట్టణం కేంద్రానికి చెందిన గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్‌కు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జాగృతి కవితాంజలి కార్యక్రమంలో ఘన సన్మానం చేశారు. గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్ స్వయంగా రచయతే కాక గాయకుడు అని వక్తలు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం కవులు, రచయతలకు పెద్ద పీట వేస్తోందన్నారు. గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్‌కు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ ప్రముఖ కవి నందిని సిధారెడ్డి చేతుల మీదుగా శాలువా, పూలమాలలువేసి ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనచారి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి, సాహిత్య విభాగపు కన్వీనర్ వేముల నారాయణ, మిరియాల పావని, స్వాతిరెడ్డి, తదితరులు ఉన్నారు. సన్మానం పొందడం సంతోషంగా ఉందని ముస్తఖీమ్ అన్నారు.

దళితులకు మూడెకరాల భూమి పంపిణీ ఎక్కడ

- టీ మాస్ జిల్లా నాయకుడు ఈశ్వర్

కొల్లాపూర్ రూరల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే దళితులను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గాలికి వదలివేశారని టీ మాస్ జిల్లా నాయకుడు డి.ఈశ్వర్ ఆరోపించారు. మంగళవారం ఆయన కొల్లాపూర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు నీటి బుడగల్లా మిగిలిపోయాయన్నారు. దళితులకు ఎక్కడ మూడు ఎకరాల భూ పంపిణీ చేశారని ఆయన ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్టం వస్తే దళితుడిని మొదటి ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రాజెక్టుల్లో ఎక్కువ శాతం దళితులు, బడుగులు నిర్వాసితులు అవుతున్నా ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక అభివృద్ధి కోసం టీ మాస్ ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధం అవుతున్నట్లు ఆయన వివరించారు.

అందుబాటులో జింక్ సల్ఫేట్

- మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ మండల రైతులకు జింకు సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి సి.నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 7.26 మెట్రిక్ టన్నుల జింక్ సల్ఫేట్ వచ్చిందని పేర్కొన్నారు. 10 కేజీల బ్యాగు మీద 100 రూపాయలను రాయితీ ఇస్తాయని ఆయన వివరించారు. జింక్ సల్ఫేట్ కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకంతోపాటు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో మండల వ్యవసాయ శాఖ కార్యాయలం వద్ద తీసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. వరిలో జింకును వాడే రైతులు నాటుకు 48 గంటల ముందు వేసుకోవాలని ఆయన సూచించారు.

'విద్యార్థులందరికీ రుబెల్లా టీకాలు వేయాలి'

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని సాతాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వైద్యాధికారులు మంగళవారం రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ రుబెల్లా టీకాలను 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు కచ్చితంగా వేయించాలన్నారు. ఈ టీకాలవల్ల తట్టులాంటి వ్యాధులు దరిచేరవని పేర్కొన్నారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలకు తప్పనిసరిగా రుబెల్లా టీకాలు వేయించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్, కవిత, హెచ్ఎం యూసుఫ్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు టీకాలు వేస్తున్న డాక్టర్ రవికుమార్

బుద్దసముద్రంలో రెవెన్యూ సదస్సు

తిమ్మాజిపేట: మండల పరిధిలోని బుద్దసముద్రంలో మంగళవారం అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై 15 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటి తహసీల్దారు నుస్రత్‌సుల్తానా తెలిపారు. ఈసదస్సులో విఆర్‌ఓ రాఘవేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఈశ్వర్, వార్డు సభ్యులు, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



శ్రీరమణ:	లై
రామకృష్ణ :	నేనే రాజు నేనే మంత్రి
రవి :	జయ జానకి నాయక

గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నంబర్లు

హెచ్‌పీ గ్యాస్	08540-226218
భారత్ గ్యాస్	08540-224446

కూరగాయల ధరలు

టమాట	రూ.35	చిక్కుడు	రూ.40
వంకాయ	రూ.30	క్యాప్సికమ్	రూ.80
బెండకాయ	రూ.20	క్యాలీఫ్లవర్	రూ.30(1)
పచ్చి మిర్చి	రూ.30	చేమగడ్డ	రూ.60
గోకరకాయ	రూ.20	ఉల్లిగడ్డ	రూ.40
బీరకాయ	రూ.24	ఆలుగడ్డ	రూ.16
దోసకాయ	రూ.16	బీట్‌రూట్	రూ.40
దొండకాయ	రూ.16	మునగ	రూ.10(2)
కాకరకాయ	రూ.30	కిరదోస	రూ.80
క్యారేట్	రూ.60	ఆకుకూరలు	రూ.10 (5)
క్యాబేజీ	రూ.40		

బంగారు, వెండి ధరలు

బంగారం (10గ్రా):	రూ. 30,100
వెండి (కిలో):	రూ. 40,600

చీరలతో అడవి పందుల నియంత్రణ

● **కేవీకే ప్రిన్సిపాల్ ఎం.జగన్మోహన్‌రెడ్డి**

నాగర్‌కర్నూల్ వ్యవసాయం : రైతులు పంటలను కాపాడడానికి చీరల పద్దతి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాలెంలోని వస్పరి వెంకటయ్య రైతు పొలంలో ఈ పద్దతి గురించి వివరిస్తూ విద్యార్థులచే చీరలను ఏర్పాటు చేశారు. రైతులు ఈ పద్దతి పాటిస్తే పందులు రావని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు లత, సౌజన్య, లావణ్య, స్వాతి, గిర్వాని తదితరులు పాల్గొన్నారు.

'యూజీసీ స్కేల్ అమలు చేయాలి'

పాలెం (బిజినేపల్లి) : యూజీసీ స్కేల్ అమలు చేయాలంటూ పాలెం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల అధ్యాపకులు మంగళవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు డాక్టర్ రాజేందర్‌సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏడో వేతన సవరణ సంఘం సిఫారసుల మేరకు యూజిసీ ఆధీనంలో ఉన్న యూనివర్సిటీలకు, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు యూజిసీ స్కేలు వర్తింపజేసి, పాలెం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల రెగ్యులర్ అధ్యాపకులు స్కేలు ఇంతవరకు వర్తింపజేయకపోవడం భాదాకరమన్నారు. అందకు నిరసనగా విధులు బహిష్కరించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాయికొండలు, కృష్ణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాను పునరుద్ధరించండి

● **ఏడీకి కాలనీవాసుల వినతి**



వేలాడుతున్న విద్యుత్ తీగలను చూపిస్తున్న కాలనీవాసి

నాగర్‌కర్నూల్ అర్బన్: ఆర్టీసీ డిపో ముందు ఉన్న నివాసాలకు నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్దరించాలని కాలనీవాసులు మంగళవారం విద్యుత్ శాఖ ఏడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసి గోవర్ధన్ మాట్లాడుతూ కాలనీలో విద్యుత్తు సరఫరా నిలిచి పోవడంతో మూడు రోజులుగా ఇబ్బందులు ఎదురుకుంటున్నా అధికారులు మావైపు కన్నెత్తి చూడడంటం లేదన్నారు. వెల్డింగ్, ఫిల్టర్ ప్లాంటు, ఫౌల్ట్రీ పారాల వ్యాపారాలు విద్యుత్తుపైనే ఆదారపడి ఉండటం వల్ల వ్యాపారాలు సాగడం లేదన్నారు. దీంతో పాటు ఇదే ప్రాంతంలో విద్యుత్ తీగలు మనుషులకు అందే విధంగా వేలాడు తుండటంతో గతంలో 13 గేదేలు మృత్యువాత పడ్డాయని వారు గుర్తు చేశారు. ఇప్పట్టికైనా స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్దరించాలని షాపుల యజమానులు తదితరులు ఏడీని కోరారు.

ఘనంగా వెంకటరామారెడ్డి జయంతి

కందనూలు : రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి 149వ జయంతి వేడుకలను నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం రెడ్డిసేవాసమితి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రెడ్డి సేవా సమితి జిల్లా కార్యాలయంలో వెంకటరామారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు దొడ్ల నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వసంత్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటరామారెడ్డి రెడ్డి హాస్టల్‌ను ఏర్పాటు చేసి కులమతాలకతీతంగా ఎందరినో విద్యావంతులను చేసి ప్రపంచ దేశాల్లో కీర్తి గడించారని గుర్తు చేశారు. గ్రంథాలయ ఉద్యమ నాయకులు, రెడ్డి హాస్టల్ వ్యవస్థాపకులు అయిన వెంకటరామారెడ్డికి నిజాం నవాబు బహద్దూర్ బిరుదును అందజేసి గౌరవించడం ఆయన సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హన్మంత్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆదిరెడ్డి, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మాధవరెడ్డి, కిష్టారెడ్డి, జనార్దన్‌రెడ్డి, అన్ని మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో వెంకటరామారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెడ్డిసేవా సమితి నాయకులు

తిమ్మాజిపేట: రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలను మంగళవారం రెడ్డిసేవా సమితి ఆధ్వర్యంలో తిమ్మాజిపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాజా బహద్దూర్ చిత్రపటాన్ని ఉంచి పూల మాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు, రాందేవ్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీంద్రానాథ్‌రెడ్డి, నర్సిరెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేటలో నివాళులు అర్పిస్తున్న రెడ్డి సేవా సమితి నాయకులు

ఘనంగా పోచమ్మ బోనాలు

బిజినేపల్లి : మండలంలోని పాలెం, గుడ్లనర్వ, బిజినేపల్లి, గంగారం, మంగనూరు, శాయిన్‌పల్లి గ్రామాలలో మంగళవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. బోనం కుండలను అలంకరించుకొని మొలకల బుట్లతో డప్పు, మేళతాళా గ్రామంలో ఊరేగింపు నిర్వహించి పోచమ్మ దేవతకు నైవేధ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుధాపరిమళ, బాలరాజు గౌడ్, ఎంపీపీ రాములు, సర్పంచ్ తిరుపతయ్య, వెంకట్‌రెడ్డి, సునీత, దేశ్యానాయక్, సుమలతా శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసీలు సరస్వతి, సత్తెన్న, మంగమ్మ, మనోహర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బాజీపూర్‌లో..

తిమ్మాజిపేట: మండల పరిధిలోని బాజీపూర్ గ్రామంలో మంగళవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలు, మొలక బుట్టలు ఎత్తుకొని గ్రామంలోని వీధుల గుండా డప్పులు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. పోచమ్మ తల్లీ చల్లంగా చూడాలంటూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మాసయ్య, ఫీల్డ్అసిస్టెంట్ వెంకటయ్య, పలువురు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బాజీపూర్‌లో బోనాలతో ఊరేగితున్న మహిళలు



వనాలకు తరలుతున్న గిరిజనులు


వన మహోత్సవం

బిజినేపల్లి : మండలంలోని వట్టెం గ్రామపంచాయతీ పరిధిలోని మాన్యానాయక్ తండా వాసులు వనమహోత్సవ జరుపుకున్నారు. ఈ సందర్భంగా తుల్జాభవాని దేవతకు బోనాలు సమర్పించారు. అనంతరం వనభోజనాలు చేశారు. మాన్యానాయక్, సత్రునాయక్, దీప్తి, బాబు, డప్పు రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

భూ సమస్యల పరిష్కారానికి కృషి

● **తహసీల్దార్ రవీంద్ర**



బిజినేపల్లి: మండలంలో అన్ని రకాల భూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని తహసీల్దార్ రవీంద్ర ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయంలో దళారీ వ్యవస్థను ఎలా అరికడ్తున్నారు ?

దళారీ వ్యవస్థను రూపుమాపేందు కోసం రెవెన్యూ అధికారులను ఉదయం వేళల్లో గ్రామాల్లో ఉండాలని సూచిస్తున్నాం. సమస్యలున్న రైతులు నేరుగా వీఆర్వోకు ఫిర్యాదు చేయడం వల్ల దళారీలు కార్యాలయం దరిదాపుల్లోకి రావడం లేదు.

భూసమస్యలను పరిష్కరిస్తున్నారా చేస్తున్నారా ?

సాదాబైనామాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు ధ్రువపత్రాలు ఇచ్చాం. అనర్హుల దరఖాస్తులను తిరష్కరించాం.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎలా సాగుతున్నాయి ?

అక్రమాలకు తావివ్వకుండా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ డబ్బు అర్హులకు మంజూరు చేస్తున్నాము.

నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా ?

నిత్యవసర సరుకులు ప్రతి రేషన్ కార్డుదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అక్రమాలకు తావివ్వం.

హిందూ ధర్మ పరిషత్ పరీక్షలో కార్వంగ విద్యార్థి ప్రతిభ

కార్వంగ (తెలకపల్లి) : టిటిడి ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిషత్ నిర్వహించిన పరీక్షల్లో ఉమ్మడి జిల్లాలకు సంబంధించి మండల పరిధిలోని కార్వంగ ఉన్నత పాఠశాలకు చెందిన గాయత్రి ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రావు తెలిపారు. ఈ పరీక్షలో 12వేల మంది విద్యార్థులు పాల్గొనగా గాయత్రికి ద్వితీయ బహుమతి లభించిందని ఆయన అన్నారు. ఈ బహుమతిని ఈనెల 21న మహబూబ్‌నగర్‌లో అందజేయనునట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

నేడు మందకృష్ణ మాదిగ రాక

నాగర్‌కర్నూల్ టౌన్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ బుధవారం జిల్లా కేంద్రానికి రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మస్తాన్ మాదిగ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గూట విజయ్ గంగాధర్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు రాజేష్, లాలు, ధర్మరాజు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి'

బిజినేపల్లి : తక్షణమే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మస్తాన్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రిపై ఒత్తిడి పెంచడానికి నిరసన చేపడతామన్నారు.

సూక్తి


మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!



2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకు వచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F I E L K C U S Y E N O H
N P B C A G Z Q T T P F Y
G B N L R Z I Q D A I S Y
P O I F G O Y T E L O I V
R L G D I H C R O L J B Q
H E A E L Q B U G X I B X
H Y W V R O V Q S Q Y L I
Q S F O E A G M P F S Y Y
U L U S L N N I R Q N X A
M R Q W X F D I R O A C S
L T U L I P N E U A P E T
C K V C E X S U R M M X E
D A F F O D I L S D M S R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. వ్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసా హారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ : 1. భవిష్యత్తు 2. రామాయణం 3. అభివృద్ధి 4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. MILK 2. DUTY 3. SALT 4 ROCK

బొమ్మ గీయండి



రంగులు నింపండి



మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) సి	22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ ఇఎల్, ఇడిఎన్ , బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్ల మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
